మి నీ క థ

# ఈ దేశంలో జనం

## ఆత్మకూరి కామేశ్వరరావు

"ఛీ ఛీ, వెధవ జనం, వెధవ జనం."

డబ్బిచ్చి టోకన్ కొన్నా వెంటనే తన ఆకలి తీరనందుకు దేశంలో జనాన్ని తిట్టుకుంటూ, హోటల్‌లో చాలినంత ఎకామిడేషన్ ప్రొవైడ్ చెయ్యనందుకు హోటల్ మేనేజిమెంటును కోప్పడుతూ హోటలంతా కలయ తిరిగాడు రమణమూర్తి.

ఒక్కో టేబుల్ పైన ఒక్కో కుర్చీముందు రెండేసి టోకన్లు అడ్వాన్సుగా బుక్ అయిపోయున్నాయి. ఉసూరుమంటూ నిట్టూరుస్తూ మరోవైపుకు చూసేసరికి ఆ వరసలో మూలగా ఆపద్బాంధవుడిలా అప్పుడే పప్పుకూర కలుపుకుంటున్న ఓ హిప్పీకుర్రాడు కనిపించాడు రమణమూర్తికి.

అతని విస్తరిముందు ఒక టోకన్ కూడా లేదు. నాలుగు టేబుల్స్ కవతలగా ఆ కుర్రాడి టేబుల్ దగ్గరికి వడివడిగా నడిచి టోకన్ పడేసి గాఢంగా గాలి పీల్చుకున్నాడు రమణమూర్తి.

"ఫరవాలేదు. మరో అయిదు నిమిషాల్లో చెయ్యి నోట్లో పెట్టుకోవచ్చు" అనుకుంటూ అతని కుర్చీ ప్రక్కన్నే నిలబడ్డాడు అసహనాన్ని సహనంగా మార్చుకొని, హోటలు వాళ్లు డాల్డాను నెయ్యిగా మార్చుకున్నట్లు.

ఐదు నిమిషాలు అయిపోయాయి. హిప్పీ కుర్రాడు పప్పుకూరతో కానిచ్చి పచ్చడితో, ఆ తర్వాత సాంబారుతో తింటున్నాడు.

"ఛీ వెధవమనిషి! ఎంతసేపు గతకడం! ఊడ్డుగాడులా వున్నాడు అటిక మొహం ఎలు గ్గొడ్డుబొచ్చూ వీడూను" గొణుక్కుంటూ కాళ్ళముందు చూశాడు రమణమూర్తి. హిప్పీ కుర్రాడి చేతిగుడ్డ కాబోలు వుండగా చుట్టుకొని నేలమీది పడివుంది.

"సోంబేరి వెధవ! చేతిగుడ్డ క్రిందపడింది కూడా చూడకుండా ఆవురావురుమంటూ తింటున్నాడు బకాసురుడు బద్రెసు తిన్నట్టు. తిననీ! తిననీ! ఈ చేతిగుడ్డ కొట్టేస్తాను" అనుకుని చేతిగుడ్డ అతనికి కనిపించకుండా కాలు అడ్డంగా పెట్టాడు రమణమూర్తి.

హిప్పీ కుర్రాడు భోజనం ముగించి లేచి వెళ్లాడు చేతులు కడుక్కోవడానికి వాష్ బేసిన్ దగ్గరికి. రమణమూర్తి తటాలున కుర్చీలో కూర్చుని చేతిగుడ్డ అతనికక్కనిపించకుండా కాలును మార్చుకున్నాడు.

రమణమూర్తి అన్నం తింటున్నాడన్న మాటేకాని అతని ధ్యాసంతా తన కాలు చాటునవున్న చేతిగుడ్డను హిప్పీకుర్రాడు తిరిగొచ్చి తీసుకెళతాడనే.

ఇంతలో ఆ కుర్రాడు వాష్‌బేసిన్ దగ్గర చేతిగుడ్డతో అవసరం కలిగేసరికి తిరిగి లోపలికొచ్చాడు. దూరంనించే చేతిగుడ్డ కుర్చీదగ్గర పడివుందేమోనని పరకాయించి చూశాడు. అతని చూపులను అడ్డుకుంటూ రమణమూర్తి కాలు మారుస్తూనే వున్నాడు. ఆ కుర్రాడి ప్రతిచూపూ రమణమూర్తి గుండెల్లో స్కైలాబ్ ముక్కలా తగుల్తూనే వుంది.

అతడు చేతిగుడ్డ అక్కడ పడిపోలేదని నిర్ధారించుకొని భారతదేశాన్ని వదలి హిందూ మహాసముద్రంలోకి వెళ్ళిపోయిన స్కైలాబ్‌లా వెళ్ళిపోయాడు.

ఇంతలో మరో టోకెనుడు రమణమూర్తి కుర్చీ దగ్గరకొచ్చి నిలబడి టేబుల్ మీద టోకన్ పెట్టాడు. ఆ చేతిగుడ్డ అతను తీసుకుంటాడేమోనని భయపడ్డాడు రమణ.

"సార్! మీ చేతిగుడ్డ క్రింద పడిపోయినట్టుంది. తీసుకోండి" అన్నాడు వచ్చినవాడు ఆపద్బాంధవుడిలా.

"హమ్మయ్య!" అనుకుని రమణమూర్తి పదరు తనది కాని-మరొకరు తనదిగా గుర్తించిన చేతిగుడ్డను తీసేసుకొని జేబులో కుక్కేసుకుని మజ్జిగన్నం తినకుండానే లేచి వెళ్ళిపోయాడు "పరవాలేదు! ఈ దేశంలో జనం మంచివాళ్ళే" అనుకుంటూ. □

సరికొత్త సైంటిఫిక్, రొమాంటిక్ సీరియస్ సీరియల్




శైలజ వడివడిగా బైటికి వెళ్ళిపోయింది. సంభాషణ వింటున్న ఒక స్వీపరు అక్కణ్ణుంచి తప్పుకొన్నాడు.

గదిలో నిశ్శబ్దం ఆవరించింది.

ఒక మూలగా పడిపోయిన వృద్ధుడు మోచేతుల మీద బలహీనంగా లేవటానికి ప్రయత్నం చేస్తూ, "ఎంత పని చేశావురా మూర్ఖుడా!" అన్నాడు. "ఈ విషయం అందరికీ తెలిస్తే....ఎంత కల్లోలం!! ఇది మిగతా సైంటిస్టులకి తెలియకపోవా వాళ్ళు వూరుకొన్నది—ఈ పదకొండురోజులూ ప్రపంచం అల్లకల్లోలం అయిపోతుంది! భగవంతుడా... ఎలా ఇప్పుడు??"

### పదిహేను రోజులు వెనక్కి.

### శాన్‌ఫ్రాన్సిస్కో:

"ఈ విషయం అందరికీ తెలిస్తే...." అన్నాడు. విలియమ్ రోగర్స్. యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్.

ఎవరూ మాట్లాడలేదు.

మెక్ లోపలికి వచ్చి కూర్చొన్నాడు. జాన్ కళ్ళతోనే విష్ చేసేడు. అతడే అందర్లోకి యువకుడు.

తెలతెలవారుతోంది.

"ఏమిటీ సంగతి—" కంఠం తగ్గించి అడిగాడు మెక్.

అందరి మొహాలూ సీరియస్‌గా వున్నాయి. జాన్ మౌనంగా ఓ కాగితాలకట్ట అందించేడు. దాదాపు పదిపేజీలున్న రిపోర్ట్ అది. ఒక మూలగా 'మౌంట్ పలామోర్ అబ్జర్వేటరీ, కాలిఫోర్నియా' అని వుంది. తొందర తొందరగా కళ్ళతో చదవసాగేడు.

పూర్తి చెయ్యటానికి అయిదు నిమిషాలు పట్టింది.

ప్రాక్సిమా సెంక్చువరీ అన్న నక్షత్రం భూమివైపుకు వస్తుంది అన్న విషయాన్ని ముందు కనుక్కున్నది రాయల్ అబ్జర్వేటరీ. వెంటనే గ్రీన్‌విచ్‌ని కాంటాక్ట్ చేసేరు వాళ్ళు. రేడియో అస్ట్రోలాజికల్ పరికరాల ద్వారా అది ఎంత వేగంతో వస్తున్నదీ, ఏ దిశగా వస్తున్నదీ కనుక్కోబడింది.

ఈ విధంగా, ప్రొఫెసర్ ఆనందవర్ధనం